# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

ఆదివారం | 31 | మార్చి | 2024 పేజీలు: 8


## ఓటరు చైతన్య కార్యక్రమాలను విస్తృతం చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హారి చందన 2



### రాహుల్ గాంధీ ప్రధాని కావడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ

# నాయకులు పనిచేయాలి



**రాహుల్ గాంధీ ప్రధాని కావడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేయాలి**
**భారీ జన సంద్రహంతో కాంగ్రెస్ పార్టీ నల్గొండ లోక్ సభ సన్నాహక సమావేశం**
**లోక్ సభ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీతో గెలుస్తుంది**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

మఠంపల్లి మార్చి 30 ప్రజాజ్యోతి : సూర్యపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి లో నల్గొండ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశములో పాల్గొన్న ఏఐసీసీ ఇంచార్జి దీపా దాస్ మున్సి,రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మా రెడ్డి,జై వీర్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందురు రఘువీర్ రెడ్డి,మాజీ మంత్రి జానారెడ్డి,దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్అండ్బి,సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంలో రావి నారాయణరెడ్డి కు దేశంలోని అత్యధిక మెజారిటీ వచ్చింది.దీనిని మనం ఆదిగామిద్దాం అని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,ఉమ్మడి నల్గొండ జిల్లాలో కేసీఆర్ పర్యటిస్టా అంటున్నాడు.పర్యటించడానికి అతనికి సిగ్గు ఉండాలి అని కేసీఆర్ వల్లనే ఉమ్మడి నల్గొండ జిల్లా కరువుగా తయారు అయినదని అన్నారు.మేము వచ్చిన 100 రోజుల్లోనే 6 పథకాలు అమలు చేశాము అని గత ప్రభుత్వంలో ఒకటో తారీకున జీతాలు ఇచ్చిన దాఖలాలు లేవు.మేము ..మిగతా 2లో



### మునుగోడు నియోజకవర్గంలో ఎంపీపీలపై కొనసాగుతున్న

# అవిశ్వాసాలు

ఇద్దరు బిఆర్ఎస్ ఎంపీపీలు అవుట్
మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డిపై నెగ్గిన అవిశ్వాసం
చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి ముందస్తుగా రాజీనామా
ఏప్రిల్ 1న అవిశ్వాసం ఎదుర్కోబోతున్న సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ

2





7

## నేడు మిర్యాలగూడ నియోజకవర్గంలో కెసిఆర్ ఆకస్మిక పర్యటన

### ఆందోళనకరంగా

# సాగర్ నీటిమట్టం!



8



# ఓటరు చైతన్య కార్యక్రమాలను విస్తృతం చేయాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన

నల్లగొండ మార్చి 30(ప్రజాజ్యోతి): ప్రతినిధి : ఓటరు చైతన్య కార్యక్రమాలను విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమాల కోర్ కమిటీ (స్వీప్) సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ల చైతన్యంలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యత,



ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడం, ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చూడటం, ఓటు ప్రాధాన్యతను ఇంకా బాగా తెలిసి వచ్చేలా వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టాలని ఆమె సూచించారు. ముఖ్యంగా కవితలు, రంగోలి, చర్చల వంటి వాటిని నిర్వహించాలని, అంతేకాక ఓటరు చైతన్యంపై ఫోటో ప్రదర్శన, పెయింటింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు ప్రోత్సాహం అందించాలని అన్నారు. ప్రత్యేకించి గత ఎన్నికలలో తక్కువ శాతం ఓట్లు పోలైన పోలింగ్ కేంద్రాలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి ఈ విడత ఎక్కువ మొత్తంలో పోలింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో సంబంధిత ఏఆర్వోలు ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్, రెవెన్యూ కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, స్వీప్ నోడల్ అధికారి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, పిఐబి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వరరావు, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## రాహుల్ గాంధీ ప్రధాని కావడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ

# నాయకులు పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి...

అధికారంలోకి వచ్చిన తరువాత ఒకటో తారీకున జీతాలు ఇస్తున్నాము.లోకసభ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది కానీ మెజార్టీ నాకు,ఉత్తమ్ కుమార్ రెడ్డి కే పోటీ అని అన్నారు.లోకసభ ఎన్నికల్లో మా నియోజకవర్గ నుంచి మెజారిటీ ఎక్కువ వస్తుందో,ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గము నుంచి వస్తుందో చూద్దాం అన్నారు.

నల్గొండ పార్లమెంట్ స్థానానికి పోటీ లేదు కాంగ్రెస్ పక్కాగా గెలుస్తుంది అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఫోన్ ట్యాపింగ్,స్కామ్ లు చేసి ప్రజా పాలన విఫలమైందని,అంతిమ తీర్పు ప్రజలదే అని అన్నారు.

మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ స్థానానికి మంచి మెజారిటీ వస్తుంది.ప్రతి కార్యకర్త కూడా సైనికుడుగా పని చేయాలి.మంచి అనుభవం ఉన్న నాయకులం ఇక్కడ ఉన్నాము.సూర్యపేట నియోజకవర్గ పరిధిలో భారీ మెజారిటీ తీసుకొని వస్తాను అని జండా మోసిన ఏ కార్యకర్తను మరిచిపోవద్దు అని దామోదర్ రెడ్డి అన్నారు.మాజీమంత్రి జానారెడ్డి మాట్లాడుతూ మీరందరూ నన్ను అన్ని విధాలుగా ఆదరించారు.మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు.నేను మంత్రి ఉన్న సమయంలో ఉమ్మడి నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాను.తెలంగాణ సాయుధ పోరాటం నల్గొండ జిల్లా నుంచి ప్రారంభం అయి దేశం మొత్తం విస్తరించింది అని గతంలో కమ్యూనిస్టు పార్టీ నల్గొండ నుంచి దేశంలోని భారీ మెజారిటీ వచ్చింది ఇప్పుడు ఆ మెజారిటీని అధిగమిస్తుందని అన్నారు.తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ నల్గొండ స్థానం నుంచి వస్తుంది.జానారెడ్డి నాకు మంచి మిత్రుడే కాదు నాకు గురువు.ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను అని రైతులను ప్రజలను అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు.తరువాత నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ అందరూ రఘు వీర్ రెడ్డి





ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నం దుకు అందరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు కానీ నేను అంటున్న కాంగ్రెస్ పార్టీని దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నను ఉమ్మడి జిల్లా మంత్రులు 16 గంటలు పని చేస్తున్నారు.నన్ను పార్లమెంట్ కు పంపించండానికి,పార్లమెంట్ స్థానాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాను 45 రోజులు కష్టపడి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనిచేయాలని కోరుతున్నని అన్నారు.దీపదాస్ మున్సి మాట్లాడుతూ సిమెంట్ లేకుండా ఇల్లు కట్టుకోలేమో,కార్యకర్తలు లేకుండా పార్టీ ని నిర్మించ లేము.కార్యకర్త పడ్డ కష్టం వల్ల మేము రాష్ట్రములో అధికారంలోకి వచ్చాము.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంత కష్టపడ్డరో ,రఘువీర్ రెడ్డి గెలవడానికి అంత కష్టపడాలి అని రాహుల్ గాంధీ పాదయాత్రలో మీరు అందరు పాల్గొందుకు ధన్యవాదాలు అని అన్నారు.తరువాత పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు స్థానం సభ్యత్వం నమోదులో మొదటి స్థానంలో ఉంది.నల్గొండ పార్లమెంట్ పరిదీలో కాంగ్రెస్ పార్టీ ఇంత బలంగా ఉందంటే కార్యకర్తల సంకల్పం మాత్రమే,రాష్ట్రంలోనే కాదు దేశంలోనే అత్యధిక మెజార్టీ నల్గొండ లోక్ సభకు రావడానికి ప్రయత్నం చేస్తున్నాము10 సంవత్సరాలు అధికారంలో లేకున్నా కార్యకర్తలు పార్టీ కోసం రక్తాన్ని,చెమట ను దారపోసి చివరికి విజయం సాధించారు.ఈ విజయం ప్రతి ఒక్క కార్యకర్త ది అని అన్నారు.ప్రతి కార్యకర్తని గుర్తు పెట్టుకుంటా.కొత్త వాళ్ళు పార్టీలోకి వస్తున్నారు.మా పరిస్థితి ఏమిటని ఆలోచిస్తున్నారు, అధైర్య పడాల్సిన అవసరం లేదు, మీకు న్యాయం చేస్తాను 7 నియోజకవర్గల పరిదీలోని కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నందుకు ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు.హుజుర్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా తీర్చి దిద్దుతాని,అభివృద్ధిలో ప్రధమ స్థానంలో నిలుపుతానని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 13 నుండి 14 లోకసభ స్థానాలు గెలుచుకుంటుందని,కాంగ్రెస్ పార్టీ పట్ల కార్యకర్తల చిరకాల అంకిత భావం,నిబద్ధత,చిత్తశుద్ధి,త్యాగం ఎప్పటికీ గుర్తు ఉంటాయని ఏదేమైనా ప్రతి ఒక్క కార్యకర్త లోక్ సభ స్థానాలు గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం తన ఆకాంక్ష అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నల్లగొండ,సూర్యపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎంపీటీసీలు,జడ్పీటీసీలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.







# మునుగోడు నియోజకవర్గంలో ఎంపీపీలపై కొనసాగుతున్న అవిశ్వాసాలు..

సంస్థాన్ నారాయణపురం, మార్చి 30, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గంలో ఎంపీపీలపై అవిశ్వాసాల దెబ్బకు ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ ఎంపీపీలు తమ పదవులను కోల్పోయారు. 8 నెలల క్రితం చండూరు, మర్రిగూడెం, సంస్థాన్ నారాయణపురం మండలాలకు చెందిన ముగ్గురు ఎంపీపీలపై సొంత పార్టీకి (,బిఆర్ఎస్) చెందిన ఎంపీటీసీలే అవిశ్వాసాలు పెట్టడంతో వారంతా హైకోర్టు నుంచి స్టే ఆర్డర్ పొందారు. ఈనెల 15న హైకోర్టు స్టే ఆర్డర్లను కొట్టివేయడంతో మళ్లీ అవిశ్వాసాల ప్రక్రియ ప్రారంభమైంది. మర్రిగూడ మండల ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి పై శనివారం నిర్వహించిన అవిశ్వాసం నెగ్గడంతో ఆయన తన పదవిని కోల్పోయారు. అవిశ్వాసంలో నెగ్గలేనని ఆయన తన తో పాటు ఇద్దరు ఎంపీటీసీలు అవిశ్వాస సమావేశానికి దూరంగా ఉన్నారు. మండలంలో మొత్తం 11 మంది ఎంపీటీసీలున్నారు. అందులో శనివారం హాజరైన 8 మంది ఎంపీటీసీలు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేశారు. దీనితో అవిశ్వాసము నెగ్గినట్లుగా చండూర్ ఇన్చార్జి ఆర్డీవో సుబ్రహ్మణ్యం ప్రకటించారు. అవిశ్వాసంలో మెండు మోహన్ రెడ్డి తన ఎంపీపీ పదవిని కోల్పోయారు. చండూర్ ఎంపీపీ పల్లె కళ్యాణి పై ఏప్రిల్ ఒకటో



తారీఖున అవిశ్వాసం నిర్వహిస్తున్నారు. ఆమె ముందస్తుగా శనివారం రోజే తన పదవికి రాజీనామా చేస్తూ నల్లగొండ జడ్పీ సీఈఓ కు లేఖను అందించారు. దీనితో ఇద్దరు ఎంపీపీలు తమ పదవులను కోల్పోయారు. వీరిద్దరూ బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ లే కావడం విశేషం. సంస్థాన్ నారాయణపురం మండలం ఎంపీపీ గుత్తా ఉమాదేవి పై ఏప్రిల్ 1న అవిశ్వాసం నిర్వహించనున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎనిమిది నెలల క్రితం మునుగోడు నియోజకవర్గంలోని ముగ్గురు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలపై అవిశ్వాసాలను సొంత పార్టీ ఎంపీటీసీలే ప్రారంభించారు. అప్పటి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈ అవిశ్వాసాలను ప్రోత్సహించినట్లు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. రాష్ట్రంలో గత నాలుగు నెలల క్రితం జరిగిన సాధారణ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ తమ పార్టీకి చెందిన ఎంపీపీలు సైతం పదవులను కోల్పోతుండడం పట్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరాశకు లోనవుతున్నారు. మర్రిగూడ మండల ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలో గెలిచి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా దేవి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పట్లో మునుగోడు నియోజకవర్గంలోని పలువురు బిఆర్ఎస్ కు చెందిన ముఖ్య నాయకులు , ప్రజా ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పై తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

# తేజ విద్యాలయంలో మాబడి, జ్ఞాపకాల ఒడి పుస్తకావిష్కరణ



కోదాడ రూరల్ మార్చి 30 (ప్రజా జ్యోతి): ఈ రోజు 10వ తరగతి విద్యార్థులు చివరి పరీక్ష రాసి వెళ్లిపోతున్న సందర్భంగా కొమరబండ లోని తేజ విద్యాలయ లో " మా బడి , జ్ఞాపకాల ఒడి" అనే పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 10వ తరగతి విద్యార్థులు వారి పాఠశాల జ్ఞాపకాలను అక్షర రూపంలోకి మార్చి రాసిన ప్రతులను పాఠశాల యాజమాన్యం పుస్తకంగా తీసుకు రావడం జరిగింది. ప్రతి విద్యార్థి తేజ విద్యాలయంలో గడిపిన బాల్యం తాలుకు గుర్తులను నెమరవేసుకుని తమ జ్ఞాపకాలను స్వదస్తూరితో రాయడం జరిగింది. మొత్తం (38) మంది విద్యార్థులు వారు రాసిన పాఠశాల జ్ఞాపకాలను " మా బడి , జ్ఞాపకాల ఒడి " అనే పేరుతో పుస్తకంగా అచ్చు వేయించడం జరిగింది. ఈ పుస్తకంలో విద్యార్థుల జ్ఞాపకాలతో పాటు 2023-24 పదవ తరగతి బ్యాచ్ గురించి అధ్యాపకులు వారి అభిప్రాయాలను జోడించడం జరిగింది. ప్రిన్సిపల్ రమాదేవి ముందు మాటను రాయడమైంది. ఈ పుస్తకంలో విద్యార్థులకు అవసరమైన వారి యొక్క పూర్తి సమాచారంను పొందు పరచడం జరిగింది. ఈకార్యక్రమానికి యం. శ్రీధర్ రెడ్డి, కోదాడ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీసు గారు మరియు ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా " మాబడి, జ్ఞాపకాల ఒడి " పుస్తకాన్ని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తేజ విద్యాలయ పాఠశాలలో చదవడం పిల్లల అదృష్టం అన్నారు. పిల్లల జ్ఞాపకాలు పది కాలాల పాటు నిలిచిపోయేలా ఈ పుస్తకాన్ని రూపొందించిన తేజ విద్యాలయ యాజమాన్యానికి మరియు పాఠశాల రీసెర్చ్ మరియు డెవలప్మెంట్ వింగ్‌కు అభినందనలు తెలియజేసారు. విద్యార్థులు భవిష్యత్తు గమ్యం దేశం గర్వపడేలా ఉండాలని కోరారు. డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల జ్ఞాపకాలు అక్షర సత్యాలని, పుస్తకం వారి జీవిత కాల బహుమతి అని ఆశీర్వచనాలందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, మార్గ నిర్దేశకులు సోమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్థాయికి ఎదగాలని, మానవతా విలువలు పెంచుకోవాలని చెప్పటం జరిగింది.









## బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా తునికి దశరథ


**పాశం భాస్కర్ నుండి నియామక పత్రం అందుకుంటున్న తునికి దశరథ**

ఆలేరు, మార్చి 30, (ప్రజాజ్యోతి): బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు తునికి దశరథను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తనకి దశరథ మాట్లాడుతూ తనను జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్, రాష్ట్ర ఓబిసి కార్యదర్శి కామిటికారి కృష్ణ, ఆలేరు పార్టీ పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందెల సుభాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సాయి దేవాలయ పూజారి ఆత్మహత్య

**ఫ్యానుకు ఉరి వేసుకున్న శుభం పాండే**

ఆలేరు, మార్చి 30, (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలోని సాయిబాబా దేవాలయం ప్రధాన పూజారి శుభం పాండే శుక్రవారం రాత్రి తన రూములో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్డిగూడెం గ్రామ సమీపంలోని సాయిబాబా దేవాలయంలో రెండు సంవత్సరాల నుండి ప్రధాన పూజారిగా ఉంటున్నారు. శుక్రవారం రాత్రి పూజారి తనకు కేటాయించిన రూంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోయాడు. పూజారి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మందుల సామేలు

నాగారం మార్చి 30 ప్రజా జ్యోతి: నాగారం మండలం ఫణిగిరి ఆనంద గార్డెన్స్ లో మాచిరెడ్డిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీల రవీందర్ యాదవ్ -విజయ వివాహ వేడుకలో శనివారం స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాచిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ , పసుపులేటి ప్రేమలత వెంకట్ రెడ్డి ,మండల నాయకులు కన్నెబోయిన వెంకట్ బిక్షం, నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాలమకంటి సోమన్న, , మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, భయం వెంకన్న, భయం లింగయ్య, గుడ్డేటి సురేష్, చేను ఉమేష్, మాచిరెడ్డిపల్లి ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షులు నాతి శ్రీనివాస్, తాడోజు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



నాంపల్లి,మార్చి,30(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. అన్ని శాఖల అధికారులు సమన్వయంగా విధులు నిర్వహించడంతో పరీక్షలు సజావుగా ముగిశాయి. మండల కేంద్రంలోని హై స్కూల్, మోడల్ స్కూల్లో పరీక్ష కేంద్రాలు నిర్వహించారు. ఫ్లయిం గ్ స్కాడ్స్ శనివారం పరీక్ష కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు అధికారులు మౌలిక వసతులు కల్పించారు. ఎక్కడా మాల్‌ప్రాక్టీస్‌లకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు నడుమ పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాలకు నో సెల్‌ఫోన్ జోన్‌లుగా ప్రకటించడంతో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్లు బృందాలు పరీక్షకేంద్రాలను తనిఖీ చేశారు. చివరి రోజు శనివారం సాంఘికశాస్త్రం పరీక్ష ముగియడంతో విద్యార్దులు ఆనందంతో గంతులేశారు.ఇక మిగిలింది, ఫలితాల కోసం ఎదిరు చూడాలి.

## బోరు రిపేరుతో తొలగిన మంచినీటి ఇబ్బందులు



నడిగూడెం, మార్చి 30, ప్రజా జ్యోతి:మండల కేంద్రంలో ప్రధాన రహదారి కొత్త మసీదు వద్ద గల బోరు ను రిపేరు తో పాటు అదనపు పైపులు చేయించి యుద్ధ ప్రాతిపాదికన మంచినీటిని అందించేందుకు చర్యలు చేపట్టినట్లు గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ తెలిపారు. బోర్ రిపేర్ చేయించడం తో మంచినీటి ఇబ్బందులు తోలిగాయని తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ బి.ఎస్.లత**



సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 30 (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ హెూదాల్లో ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు ను నియోజక వర్గాల పరిధిలో ఏర్పాటు చేసే ఓటర్ ఓటర్ పేసిలిటేషన్ (వి ఎఫ్ సి) కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విధుల్లో ఉన్న ఉద్యోగులు ముందుగా ఫామ్ 12 డి ని పొందాలని తదుపరి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని, ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం కోసం స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు.తదుపరి పోలీస్, విద్యుత్, హెల్త్, ఆర్.టి.సి,పౌర సరఫరాల శాఖ, అగ్నిమాపక శాఖ,సమాచార శాఖ,రవాణాశాఖల వారీగా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో నోడల్ అధికారులు ఎఫ్.డి.ఓ రూపేందర్ సింగ్,ఆర్.టి.ఓ సురేష్ రెడ్డి,డి.ఎఫ్.ఓ (ఫైర్) షణ్ముక రావు,ఆర్.టి.సి డి.ఎం.సురేందర్,విద్యుత్ శాఖ డి.ఈ డి.నాయుడు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు యూసుఫ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

దామరచర్ల, మార్చి30, ( ప్రజా జ్యోతి ): ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంటికి చేరుకున్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎండి యూసుఫ్ ను శనివారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పరామర్శించారు. దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన యూసుఫ్ ఇటీవల మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి చికిత్స పొంది రెండు రోజుల క్రితం ఇంటికి చేరుకున్నారు.ఆనాటి ప్రమాదం జరిగిన తీరుపై, వైద్య సేవలపై భాస్కరరావు యూసుఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం ప్రట్ట శ్రద్ధ వహించాలని,తాను, పార్టీ యూసఫ్ కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోత్ హాథిరాం నాయక్, బాల సత్యనారాయణ, లాల్ అహ్మద్ తదితరులు ఉన్నారు.



# తరుగు పేరిట రైతులను దోచుకుంటున్న మిల్లర్లు, వ్యాపారులను కఠినంగా శిక్షించాలి..



నడిగూడెం, మార్చి 30, ప్రజా జ్యోతి: వడ్లు కొనుగోళ్ళలో మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా తరుగు పేరిట రైతులను దోచుకుంటున్నారని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఆరోపించారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడా లేని విధంగా కేవలం కోదాడ నియోజకవర్గంలోని గ్రామాల్లోనే తరుగు పేరిట రైతులను దోచుకుంటున్న వ్యాపారుల పట్ల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో వడ్ల వ్యాపారులు బస్తాకి డెభై కేజీలు చొప్పున తూకం వేసుకొని, వాటిని డెభై ఏడున్నర కేజీలకు మార్చి, తరుగు పేరిట రెండున్నర కేజీలు తగ్గించి రైతుకు డెభై ఐదు కేజీలకు మాత్రమే ధర చెల్లిస్తున్నారని తెలిపారు. మిల్లర్లు బోరంలలో తెచ్చే వడ్లకు కింటాకు రెండు కేజీల చొప్పున తరుగు పేరిట తగ్గించి తొంభై కేజీలకు మాత్రమే రైతులకు పైకం చెల్లిస్తున్నారని చెప్పారు.

రైతులు నానా అగచాట్లు పడి, చెమటోడ్చి పండించిన పంటను కొనుగోళ్లప్పుడు మిల్లర్లు, వ్యాపారులు మోసాలకు పాల్పడటం క్షమించరాని నేరమని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి మిల్లర్లు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.



## ఘనంగా సీతారామచంద్ర స్వామి పుష్ప యాగం

నాగారం మార్చి 30 ప్రజా జ్యోతి. మండల పరిధిలోని ఫణిగిరి శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవలలో బాగంగా శుక్రవారం రాత్రి పుష్ప యాగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు వాయిద్యాలతో పుష్ప యాగంను అంగరంగ వైభవంగా నిర్వహించారు . అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మాదాయ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ (నర్సింహారావు) వైస్ చైర్మన్ కల్లెట్ల పల్లి సోమయ్య ,నాతి వీరమల్లు, ఆచార్యులు, కురేశం సంతోష్ కుమార్, తదితర భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

నడిగూడెం, మార్చి 30, ప్రజా జ్యోతి: పలు రకాల వృత్తులు, జీవన ప్రమాణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కోసం శనివారం నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన ఫ్యాషన్ డ్రెస్ కాంపిటేషన్ ఆకట్టుకుంది. చిన్నారులు తమ అభిరుచులకు అనుగుణంగా భవిష్యత్తులో తా ము ఏలాంటి వృత్తి ఎంచుకోవాలో ఆలోచన కల్పించేలా తమకి ఇష్టమైన వేషధారణలో విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన మాట్లాడుతూ విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన కోసం నిరంతర కృషి చేయాలన్నారు .ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది. అనంతరం పాఠశాలలో ఫ్యాషన్ షో నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు నీ, ఉపాధ్యాయులు రమ్య, లక్ష్మి, హనీఫా, రజియా ,వైదేహి మల్లిక, వీరయ్య ,సైదులు, హర్ష భాగ్యలక్ష్మి, మల్లిక, ఉష తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రదర్శన కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



## భూమి కబ్జాకు యత్నం..ఆపై అనుచరులతో దాడి చేశారంటూ... బాధితుల ఆవేదన

**పోలీసులకు పిర్యాదు**





మిర్యాలగూడ, మార్చి 30, ( ప్రజా జ్యోతి ): తన భూమి కబ్జాకు చేసేందుకు ప్రయత్నించిన రియల్టర్ పెద్ది సైదులు ఆపై తన అనుచరులతో దాడి చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ మిర్యాలగూడ పట్టణానికి చెందిన కొండా సైదులు,చల్లా శ్రీనివాసు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం హౌసింగ్ బోర్డ్ లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..మిర్యాలగూడ మండలం గూడూరు శివారులోని సర్వేనెంబర్ 29/6/1/1లో తమ స్వంత భూమిలో కొంత గతంలో రియల్టర్ పెద్ది సైదులు కి విక్రయించామని,అతను ఆ భూమి ఇతరులకు ప్లాట్లుగా విభజించి అమ్ముకున్నాడని తెలిపారు.పాత అగ్రిమెంట్లు సాకుగా చూపిస్తూ 10 గుంటల తన సొంత భూమిలో శుక్రవారం కొంతమందితో అక్కడికి చేరుకొని తాను నిర్మించుకున్న హద్దురాళ్ల ను, కంచెను ధ్వంసం చేశారని అన్నారు.తిరిగి రాత్రి సమయంలో పెద్ది సైదులు కొంతమంది అనుచరులను వెంటవేసుకొని వచ్చి హౌసింగ్ బోర్డ్ లోని తన కార్యాలయంలో ఒంటరిగా ఉన్న తనపై , మిత్రుడు కొండా సైదులు పై దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడ్డారని వెల్లడించారు.వెంటనే తాము 100 నెంబర్ కి ఫోన్ చేయడంతో వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకోవడం చూసి దుండగులు పారిపోయారని బాధితులు తెలిపారు. తమ ఆస్తులను ధ్వంసం చేయడమే కాక తమపై దాడులకు పాల్పడ్డ పెద్ది సైదులు అతని అనుచరులు నుండి తమకు ప్రాణహాని ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ప్రజా జ్యోతి వార్తకు స్పందన



ప్రజాజ్యోతి

28 Mar 2024 - Page 4

**పంటకు మళ్లిస్తే బాగుండు**

ప్రెషర్ వాల్వ్ వద్ద వృధాగా పోతున్న నీరు

పోద్యం చూస్తున్న అధికారులు

మోతె మార్చి 27 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు సమీపంలో ప్రెషర్ వాల్వ్ వద్ద పాలేరు జలాశయం ప్రధాన పైపు లైన్ కి లీకేజీ ఏర్పడి నీరు వృధాగా పారుతుందని ప్రజలు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామస్తులు తెలిపిన ప్రకారం నీరు లేక పొట్టకు వచ్చిన వరి పొలాలు ఎండి పోవడమే కాకుండా సమస్త జీవ ప్రాణులకి త్రాగేందుకు నీరు దొరకకా మూగజీవులు అల్లాడుతున్న పరిస్థితి తెలిసిందే

వృధాగా పోయే నీటిని ఏది ఏమైనప్పటికీ వ్యవసాయానికి మళ్లించిన పంటైన చేతికొచ్చేదని ప్రజలు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యను వెంటనే అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



మోతె మార్చి 30( ప్రజాజ్యోతి ): సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు సమీపంలో ప్రెషర్ వాల్వ్ వద్ద పాలేరు జలాశయం ప్రధాన పైపు లైన్ కి లీకేజీ ఏర్పడి నీరు వృధాగా పోతుందని పంటకు మలిస్తే బాగుండు అనే కథనం ఈ నెల 27 తారీకున ప్రజా జ్యోతి పత్రిక లో కథనం ప్రసరించడంతో అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించారు. సంబంధిత అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసి ప్రజా జ్యోతి పత్రికను అభినందించారు.



## ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్ సంఘమిత్ర

మోతె మార్చి 30 (ప్రజాజ్యోతి): శనివారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్ కత్తుల సంఘమిత్ర ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి క్వింటాళ్ల కు మొదటి రకం ధాన్యానికి రెండు వేల రెండు వందల మూడు రూపాయలు రెండవ రకం ధాన్యానికి రెండు వేల ఒక వంద యనబై మూడు రూపాయలు గా ధర నిర్ణయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ అజయ్, క్లస్టర్ ఆఫీసర్ అశోక్, ఏవో అరుణ, మానిటరింగ్ ఆఫీసర్ కమలాకర్, సీఈఓ బాణాల అనంతరెడ్డి, సంఘ సిబ్బంది శీను, మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి మండలం, మార్చి 30(ప్రజా జ్యోతి ): తుర్కపల్లి మండలం కేంద్రంలోని మజీద్ లో మొహమ్మద్ మస్తాన్ బాబా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేయడం జరిగింది ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని స్థానిక మైనార్టీ సోదరులతో కలిసి విందు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎలుగల రాజయ్య, మండల వర్కింగ్ ప్రసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధానవత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేష్, పసుల సత్యనారాయణ,ఎండి గౌస్, బొల్లారం జగదీష్, బింగి బాలయ్య,బండారి యాదగిరి, సోమల్ల బీరయ్య, జానిమియ, కోట జాన్సన్ మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఘనంగా పోరెల్ల దాసు 6వ వర్ధంతి

**తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాన్ని హిందూ ముస్లింల ఘర్షణగా వక్రీకరించిన బిజెపి : పోరెల్ల దాసు స్పూర్తితో మతోన్మాద బిజెపిని ఓడించాలి. కొలిశెట్టి యాదగిరిరావు**





తిరుమలగిరి మార్చి 30 (ప్రజాజ్యోతి): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు సిపిఎం సీనియర్ నాయకులు పోరెల్ల దాసు స్పూర్తితో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. పోరెల్ల దాసు ఆరవ వర్ధంతిని పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట లో కామ్రేడ్ పోరెల్ల దాసు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా దొరలు భూస్వాముల జాగిర్దారుల దాష్టికాలను నిరసిస్తూ పీడిత ప్రజలను సమీకరించి పోరాటంలో దళనాయకుడిగా ముందుభాగంలో ఉన్నారు. ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన పోరాటంలో4000 మంది ప్రాణాలు అర్పించి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఆనాటి పోరాటానికి ఉంది నాడు పోరాటంలో లేని కనీసం ఆయుధం పట్టని మతోన్మాదులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన ఘర్షణ గా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని కొలిశెట్టి యాదగిరిరావు విమర్శించారు చరిత్ర హీనులు చేసే ఇలాంటి కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పికొడతారని మతోన్మాద బిజెపి అసలు రంగును ప్రజలు త్వరలోనే గుర్తిస్తారని తెలంగాణ లో వారి పాచికలు పారవని కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. పీడిత ప్రజల కోసం పోరేల్లదాసు చివరిదాకా పోరాడినారని పీడిత ప్రజల కోసం సమసమాజ స్థాపన కోసం ఈ దేశంలో జరుగుతున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్న భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జాంగిర్ కు ఓటు వేసి గెలిపించడమే దాసుకు నిజమైన జోహార్లు అర్పించిన వారమవుతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుమ్మడి వెల్లిఉప్పలయ్య మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య చిత్తలూరు సోమయ్య బందెల అబ్రహం కందుకూరి సోమయ్య కొత్తగట్టు మల్లయ్య తన్నీరు రాం ప్రభువు కిష్ట్ నాయక్ నిర్మల యాకయ్య వనం సోమయ్య తాడికొండ సీతయ్య దాసు కుటుంబ సభ్యులుపోరెల్ల సోమయ్య లక్ష్మయ్య సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



అడ్డగూడూర్ మార్చి 30 ప్రజా జ్యోతి న్యూస్ ౹-: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలో మానాయికుంట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జి లింగమల్లు యాదవ్ రాజేశ్వరి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలేసి ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్, లింగాల నర్సిరెడ్డి, వల్లంబట్ల రవీందర్,తరాల శ్రీశైలం గ్రామ శాఖ అధ్యక్షుడు వీరయ్య, గ్రామ నాయకులు యాదయ్య, మేడబోయిన శ్రీను, కడారి శీను, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ బార్ అసోసియేషన్ నూతన కమిటీలో ఎంపికైన నాంపల్లి వాసులు



నాంపల్లి,మార్చి,(30)ప్రజా జ్యోతి):దేవరకొండ అదనపు జూనియర్ సివిల్ కోర్టు లో అడ్వకేట్ బార్ అసోసియేషన్ 2024-2025 నూతనంగా ఏర్పడ్డ కమిటీలో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ లాయర్స్ కోరే శ్రీనివాస్ స్పోర్ట్స్, కల్చరల్ విభాగం, కోరే కిషన్ ఎక్జ్యూటివ్ కమిటీ మెంబర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాంపల్లి మండల ప్రజలు పలువురు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ నూతన కమిటీలో మాపై నమ్మకం ఉంచి నాకీ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ బారు అసోసియేషన్ కోసం సర్వదా కృషి చేస్తామని తెలియజేశారు.

## వాస ది ఫ్యాషన్ హబ్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి మార్చి 30(ప్రజాజ్యోతి):ఫ్యాషన్ రంగంలో నగరాల దీటుగా సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందుతుందని,సూర్యాపేట జిల్లాను పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేస్తామని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విజయవాడ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన వాస ది ఫ్యాషన్ హబ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగుల కొరకు ఎదురు చూడకుండా స్వయం ప్రతిపత్తి పై రాణించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం యువ పారిశ్రామిక వ్యక్తులకు రెడ్ కార్పోరేట్ పరుస్తుంది అన్నారు.సూర్యాపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.హైదరాబాద్ తదితర నగరాలకు వెళ్లకుండా సూర్యాపేటలోనే వినియోగదారులకు అన్ని రకాల వస్తువులు లభిస్తున్నాయని తెలిపారు.యువ వ్యాపారులు పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి,రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి,కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్,జహీర్,రాపర్తి శ్రీనివాస్,దిలీప్ రెడ్డి,శబరి షాపు యజమాని వాస ఉమారాణి,శబరినాథ్ మహేష్ బిందు ఈగ రాములు తదితరులు పాల్గొన్నారు.





## ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడిగా పానుగంటి గణేష్



తిరుమలగిరి మార్చి 30 (ప్రజాజ్యోతి): తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన పానుగంటి గణేష్ ను ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తిరుమలగిరి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమిస్తున్నట్టు జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా పానుగంటి గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మరియు మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాన్కంటి నరసింహారెడ్డి జంపాల రాజేష్ శంకర్ రెడ్డి గొలుసుల మహేష్ కొడుదల రాజు గోపాల్ దాస్ రాజు చింతకుంట్ల పరమేష్ కందుకూరి కుమారస్వామి ఎర్ర నరేష్ కొమ్ము ప్రవీణ్ ఏపూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# నేడు నిడమానూరుకు మాజీ సీఎం కేసీఆర్ రాక



నిడమనూరు, మార్చి30 (ప్రజాజ్యోతి):నేడు నల్గొండ జిల్లా నిడమనూరు మండలం వేంపాడు గ్రామానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రానున్నట్లు ఉమ్మడి నల్లగొండ



ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ లు తెలిపారు. నిడమనూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని సూర్యాపేట ,నల్గొండ జిల్లాల పరిధిలోని వరి పంటలు పొట్ట దశలో ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విషయం తెలుసుకొని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సూర్యాపేటజిల్లాలోని తుంగతుర్తి,నల్గొండ జిల్లాల్లోని నిడమానూరు మండలం వేంపాడు గ్రామ శివారులోని ఎండిపోయిన పంట పొలాలను పరిశీలనలో భాగంగా నల్గొండ జిల్లా నిడమానూరు మండలం వేంపాడు శివారులోని చిమ్మట శ్రీను కౌలు రైతు మూడు బోర్లు సహాయంతో తొమ్మిది ఎకరాలు కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేయగా వాటిలో ఏడెకరాలు వరి పంట పొట్ట దగ్గర పూర్తిగా ఎండిపోయింది . మిగతా రెండు ఎకరాలు మాత్రమే పంట చేతికొచ్చే (కోత)దశలో ఉన్నది . ఇదిలా ఉంటే గత పది రోజుల క్రితం నుంచి భూగర్భ జలాలు పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో మూడు బోర్లు పూర్తిగా నీరు పోయకపోవడం, ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో పాటు పంట వరి పంటలు ఎండు ముఖం ఏర్పడింది . అదేవిధంగా చిమ్మట శ్రీను వరి పొలం వెంట పక్కనే ఉన్న మరో రైతు బోరు సహాయంతో మిగిలిన రెండు ఎకరాల పంటను దక్కించుకున్నానని రైతు తెలిపారు .ఈ విషయంపై ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి శనివారం మధ్యాహ్నం ఎండిపోయిన వరి పంటను పరిశీలించి చిమట శ్రీనుని పరామర్శించారు. అనంతరం ఆదివారం ఎండిపోయిన పంటను పరిశీలించడానికి నల్గొండ జిల్లా నిడమనూరు మండలం వేంపాడు గ్రామానికి చెందిన చిమ్మట శ్రీను రైతును ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు, వరి పంటలు ఎండిపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.



# కాంగ్రెస్ పార్టీకే మాదిగల మద్దతు

**టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపల్లి ఉదయ్ కుమార్**

దామరచర్ల, మార్చి 30, ( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ పార్టీకి మాదిగల మద్దతు ఉంటుందని తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోకల ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితుల పట్ల నిబద్ధతతో పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై, బహుజనులపై మన జీవిత ధోరణి కొనసాగుతుందన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఏప్రిల్ రెండో తారీఖున తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోకల కిరణ్ కుమార్ దామరచర్ల మండల పర్యటనకు వస్తున్నట్లు తెలిపారు. వేలాదిగా దళిత యువకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టిఆర్ఎస్ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పోకల రవికుమార్, మండల అధ్యక్షుడు నసర్ల అశోక్ తదితరులు ఉన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎస్ఎస్సి పరీక్షలు

**రాజపేట మండలంలో**

**నూరు శాతం విద్యార్థుల హాజరు**




రాజాపేట మార్చి 30 (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో కొనసాగిన ఎస్ఎస్సి పరీక్షలు శనివారం నాటికి విజయవంతంగా ముగిశాయి. ఈనెల 18వ తేదీన ప్రారంభమైన ఎస్ఎస్సి పరీక్షల్లో మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో నూరు శాతం విద్యార్థులు హాజరైనట్లు ఎం. ఈ. ఓ. జంగిటి కృష్ణ తెలిపారు. మొత్తం 13 ప్రభుత్వ రెండు ప్రైవేటు పాఠశాలల్లో 370 విద్యార్థులు పరీక్షకు పూర్తి శాతం హాజరయ్యారు. రఘునాథపురం ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 77 మంది, రాజపేట బాలుర పరీక్షా కేంద్రంలో 159 మంది, రాజపేట బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 134 మంది హాజరైనట్లు ఆయన చెప్పారు. పరీక్షలు సజావుగా సాగినట్లు ఆయన వివరించారు.

# తమ్మరబండపాలెం చెరువు కబ్జా...

**ఆక్రమణకు గురవుతున్న రావిగుంట చెరువు...**

**పట్టించుకోని అధికారులు...**







కోదాడ టౌన్ మార్చి 30( ప్రజా జ్యోతి): పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెం లో ని రావిగుంట చెరువు కొంతమంది అక్రమార్కులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఉన్న రావిగుంట చెరువు మట్టి టిప్పర్లతోటి మట్టి నింపుతూ ఆక్రమణకు పాల్పడుతున్నారు. వేసవి కాలం కావడం చెరువులలో నీరు లేకపోవడంతో అక్రమార్కులు చెరువులను ఆక్రమిస్తున్నారు. యదేచ్ఛగా తమ్మర బండ పాలెం రావిగుంట చెరువును ఆక్రమిస్తున్న అధికారులు నీమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. చెరువు ఐదు ఎకరాల 14 కుంటలు చెరువు గతంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కోనేరులా ఉండేది... గతంలో గ్రామాలలో విఆర్వో వీఆర్ఏలు ఉండేవారు. ఆక్రమణకు గురైనా వారి దృష్టికి తీసుకుని వెళ్తే సమస్య పరిష్కారం అయ్యేది ప్రస్తుతం అధికారులు లేకపోవడంతో చెరువులు ప్రభుత్వ భూములు పల్లె ప్రకృతి వనాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. రెవెన్యూ అధికారులు అందరూ కార్యాలయాల్లోనే ఉండడం ఫీల్డ్ మీదకు ఎవరు రాకపోవడం తో అక్రమార్కులకు వరంలా మారింది. దీంతో కొంతమంది అక్రమార్కులు యదేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. అంతేకాకుండా 365 ఏ జాతీయ రహదారి సమీపంలో వెళ్లడం ఇక్కడ భూములకు రెక్కలు రావడం తో భూముల ధరలు కోట్లలో పలుకుతున్నాయి. జాతీయ రహదారి పక్కన సుమారు రెండున్నర కోట్ల రూపాయల పైనే ఎకరం ఉన్నది అంటే అర్థం చేసుకోవచ్చు. ఈ విధంగా కబ్జా చేసుకుంటూ పోతే చివరకు చెరువులు లేకుండా పోతాయి. భావితరాలకు నీరు అందటమే ప్రశ్నార్థకంగా మారుతుంది. నియోజకవర్గంలో అనేక చెరువులు కొంత భాగం వరకు కబ్జాలలో ఉన్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని గ్రామస్తులు అన్నారు.



# పదవీవిరమణ పొందిన యస్.ఐ, హెడ్ కానిస్టేబుల్‌కు ఘనంగా సన్మానం

**జిల్లా ఎస్పి చందనా దీప్తి**



నల్లగొండ మార్చి 30(ప్రజాజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచ్ విభాగంలో యస్.ఐగా పనిచేస్తున్న యం.డి జహంగీర్ మరియు అర్మడ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న యన్. గోర్యా నాయక్ శనివారం పదవి విరమణ పొందుతున్న సందర్బంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి చందన దీప్తి ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవమైన పోలీస్ శాఖ లో చేరి 41 సంవత్సరాలుగా సేవలందిస్తూ పదవి విరమణ పొందడం చాలా అదృష్టం అని అన్నారు. మీ యొక్క సేవలు అనుభవాలు పోలీస్ శాఖ కు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. అనంతరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఏ.ఓ శ్రీనివాస్,ఏ ఆర్ డిఎస్పీ శ్రీనివాస్,ఆర్.ఐలు సూరప్ప నాయుడు, సంతోష్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అన్నదానం చేసిన ఉపేందర్ గుప్తా

రాజాపేట మార్చి 30 (ప్రజా జ్యోతి) రాజాపేట మండల కేంద్రంలో సేవలు అందించే కార్యక్రమంలో భాగంగా పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు ఉపేందర్ గుప్తా తన తల్లిదండ్రులు కొల్లూరు అనంతలక్ష్మి, నాగభూషణంల జ్ఞాపకార్థం మృతి చెందిన సామల దత్తాద్రి కుటుంబ సభ్యులకు శనివారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సామల దత్తు అంత్యక్రియల అనంతరం కుటుంబానికి సంతాపం తెలియజేసి బంధువులు, కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పుల్లూరు ఉపేందర్ దాతృత్వం పట్ల రాజపేటలోని అన్ని పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు పెద్దలు జర్నలిస్టులు అభినందించారు.





# ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టుల వద్ద పకడ్బందీ తనిఖీలు

**జిల్లా ఎస్పి చందనా దీప్తి**

నల్లగొండ మార్చి 30(ప్రజాజ్యోతి): ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుండి జిల్లా వ్యాప్తంగా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఓటర్లను ప్రభావితం చేసే అక్రమ నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణా జరగకుండా 24/7 పక్బందీగా విధులు నిర్వర్తిస్తు నిఘా పెడుతున్నామని తెలిపారు. తనిఖీల సమయంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా వీడియో చిత్రీకరణ ద్వారా నగదు, మద్యం సీజ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీల్లో బాగంగా 7 కోట్ల 19 లక్షల 79 వేల 971 రూపాయల విలువ గల నగదు, మద్యం, ఇతర వస్తువులు స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు సంబందించిన ఏమైనా ఫిర్యాదులను సి-విజిల్ 1950 నెంబర్ కు తెలియజేయాలని, సి-విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు ర్యాలీలు నిర్వహించకూడదని, సువిధ యాప్ ద్వారా ముందస్తుగానే వీటన్నిటికీ అనుమతులు తీసుకోవాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఎవరైనా 50 వేలకు మించి నగదును తీసుకు వెళ్ళవలసి వస్తే ఖచ్చితమైన ఆధారాలను వెంట ఉంచుకుని తీసుకువెళ్లారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఫిర్యాదుల కమిటీ ద్వారా విడుదల చేయడం జరుగుతుందని, సరైన సాక్ష్యాలు చూపించిన తర్వాత విడుదల చేస్తారని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీసీటివి కెమెరాలు పెంచడం జరిగిందని, ఎవరు ఎవరిని మోసం చేయవద్దని ఒకవేళ అలాంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గట్టి బందోబస్తు ప్రణాళికను రూపొందించడం జరిగిందని తెలిపారు.





# ఈస్టర్ పండుగ సందర్భంగా ఆలేరులో రన్ ఫర్ జీసస్

**ఆలేరు పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు**

ఆలేరు, మార్చి 30, (ప్రజాజ్యోతి): గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినం పురస్కరించుకొని శనివారం ఆలేర్ పట్టణంలో ఆలేరు పట్టణ పాస్టర్ల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ కన్వీనర్ ఒగ్గు క్రిస్టఫర్, ఆలేరు పట్టణ పాస్టర్ల ప్రెసిడెంట్ జీవరత్నం ల ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని మెయిన్ రోడ్డు గుండా ఐపిసి పెంతుకోస్టు చర్చి వరకు ర్యాలీగా పాదయాత్ర చేపట్టారు. ఏసుక్రీస్తు ను కీర్తిస్తూ పాటలతో క్రిస్టియన్ సోదరులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బి జయరాజ్, కె ప్రభుదాస్, బి ఏలియా, పి క్రిస్టోఫర్, జాన్ మార్క్, సాంసంన్, బి భూషణం, పి జీవన్, శ్రీనివాస్, బ్రదర్స్ సుధాకర్ పాకాల, క్రిస్టోఫర్, క్రిస్టఫర్ విశ్వాస యాత్రిక వీరుల యువ దళం, యువతి యువకులు, బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వదా అనుసరణీయం

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**
**పలు గ్రామాల్లో "రన్ ఫర్ జీసస్ "కార్యక్రమాలు ప్రారంభం**

మిర్యాలగూడ, మార్చి 30, ( ప్రజా జ్యోతి ): అమాయక ప్రజల కోసం శిలువను ఎక్కి ప్రాణత్యాగం చేసి,లోకానికి శాంతిని, అహింసా మార్గాన్ని ప్రబోధిస్తూ ఏసుక్రీస్తు చూపిన మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. మిర్యాలగూడ పట్టణం, వేములపల్లి మండలాలలో పలు క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ' రన్ ఫర్ జీసస్' కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం కోసం ముందుగా మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద కు పెద్ద ఎత్తున క్రైస్తవులు, చర్చి ఫాదర్ లు, బైబిల్ వాక్కు ప్రసంగీకులు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ జెండా ఊపి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారితో కలిసి రాజీవ్ చౌక్ వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం వేములపల్లి మండల కేంద్రంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించి క్రైస్తవులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. క్రీస్తు చూపిన మార్గాన్ని ఇంటింటికి తీసుకువెళ్లే ఉద్దేశంతో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని క్రైస్తవ సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

**కేతావత్ కిష్టుకు జ్ఞాపికను అందజేస్తున్న ఆర్డీవో అమరేందర్ రెడ్డి.**



ఆలేరు, మార్చి 30, (ప్రజాజ్యోతి): ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఆర్డిఓ అమరేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కేతావత్ కిట్టు పదవి విరమణ సందర్భంగా ఆదివారం ఆలేరు పట్టణంలోని ఏఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆలేరు తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ చేస్తున్న కేతావత్ కిష్టు ఆర్డీవో, తాసిల్దార్ కార్యాలయంలో నిజాయితీగా ప్రభుత్వ ఉద్యోగిగా సక్రమంగా విధులు నిర్వహిస్తూ అందరి ప్రశంసలు పొందాడని, పనిచేస్తున్న కార్యాలయాల్లో సిబ్బందితో, స్నేహభావంతో ఉండేవాడని గుర్తు చేశారు. పదవి విరమణ అనంతరం తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని, భవిష్యత్తులో ఎలాంటి ఆపద వచ్చిన మేము ఉన్నామని మర్చిపోవద్దని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శాలువాలు, జ్ఞాపికలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీవో అమరేందర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, తుర్కపల్లి తాసిల్దార్ మనోహర్ రెడ్డి, టీజీవో ఉపేందర్ రెడ్డి, కలెక్టర్ ఏవో జగన్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ సత్యనారాయణ రెడ్డి, నరేంద్ర చారి, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, కార్తీక్, కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ భవాని, నిరోషా, మల్లేష్, కంప్యూటర్ ఆపరేటర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాస ది ఫ్యాషన్ హబ్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి







సూర్యాపేట ప్రతినిధి మార్చి 30 (ప్రజాజ్యోతి): ఫ్యాషన్ రంగంలో నగరాల దీటుగా సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందుతుందని,సూర్యాపేట జిల్లాను పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేస్తామని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విజయవాడ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన వాస ది ఫ్యాషన్ హబ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగుల కొరకు ఎదురు చూడకుండా స్వయం ప్రతిపత్తి పై రాణించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం యువ పారిశ్రామిక వ్యక్తులకు రెడ్ కార్పొరేట్ పరుస్తుంది అన్నారు.సూర్యాపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.హైదరాబాద్ తదితర నగరాలకు వెళ్లకుండా సూర్యాపేటలోనే వినియోగదారులకు అన్ని రకాల వస్తువులు లభిస్తున్నాయని తెలిపారు.యువ వ్యాపారులు పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి,రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి,కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్,జహీర్,రాపర్తి శ్రీనివాస్,దిలీప్ రెడ్డి,శబరి షాపు యజమాని వాస ఉమారాణి,శబరినాథ్ మహేష్ బిందు ఈగ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనకరంగా సాగర్ నీటిమట్టం..!


**డ్యాంలో రోజు రోజుకు తగ్గుతున్న నీరు..**
**డెడ్ స్టోరేజ్ కి పది అడుగుల దూరంలో నీటి మట్టం**
**త్రాగు నీటి కోసం అల్లాడుతున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు**



నిడమనూరు, మార్చి 30(ప్రజాజ్యోతి ):హైదరాబాద్ మహానగరానికి త్రాగునీటి ముప్పు పొంచి ఉన్నదా .. నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం చూస్తే నిజమేనని అనిపించకమానదు. కృష్ణా బేసిన్ లో ఈ ఏడాది సరైన ఇన్ ఫ్లో లేకపోవడంతో వచ్చే వేసవి ఎలా ఉంటుందనే చర్చ ఇప్పుడే మొదలైంది. సాగర్లో 510 అడుగుల నీటిమట్టం ఉంటేనే ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోతల ద్వారా హైదరాబాద్ కు తాగునీటిని అందించడం వీలవుతుంది. ఈ క్రమంలో ప్రస్తుత నీటిమట్టం అధికారులను, ప్రజలను భయాందోళనకు గురి చేస్తుంది.

**భాగ్యనగరానికి నాగార్జునసాగర్ తాగునీరు**

మహానగరవాసుల దాహార్తి తీర్చేందుకు సరఫరా చేస్తున్న తాగునీటిలో సగానికి పైగా నాగార్జునసాగర్ జలాశయం నుంచి తరలిస్తున్నారు. నగరంతోపాటు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని అత్యధిక ప్రాంతాలకు కృష్ణా జలాలే ఆధారం. సాగర్ నుంచి నిత్యం 290 ఎంజీడీ నీటిని నగరానికి తీసుకొచ్చి సరఫరా చేస్తున్నట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు పరిధిలోని పుట్టంగండి పంప్ హౌస్ నుంచి అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారానే నీటిని సేకరిస్తున్నారు.సాగర్ నీటిమట్టం 510 అడుగులకు పడిపోతే అక్కంపల్లి రిజర్వాయర్ నుంచి గ్రావిటీ ద్వారా నీటిని తరలించే పరిస్థితి ఉండదు. దీంతో కృష్ణాజలాల పంపింగ్ నిలిచిపోతుంది. గతంలో నీటి మట్టం కిందకు పడిపోతుండగానే అత్యవసర పంపింగ్కు ఏర్పాట్లు జరిగేవి.గత ఐదేళ్ల క్రితం నాటి పరిస్థితి తిరిగి పునరావృతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. నీటి మట్టం డెడ్ స్టోరేజ్ కంటే కిందకు తగ్గితే మాత్రం అక్కడి పంపులు నడపడం సాద్యం కాదు. ప్రస్తుతం సాగర్ లో నీటి మట్టం 520 అడుగులు నీటి మట్టం ఉంది.రెండు తెలుగు రాష్ట్రాల నీటి అవసరాలకు గాను 505అడుగుల నీటిని వినియోగించుకునేందుకు ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో 510 అడుగుల కంటే నీటిమట్టం తగ్గితే అది హైదరాబాద్ తాగునీటి సరఫరాపై ప్రభావం చూపుతుంది. నాగార్జునసాగర్ లో 510 అడుగుల నీటిమట్టం ఉంటేనే ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ కు తాగునీటిని అందించడానికి ఎత్తిపోతల సాధ్యమవుతుంది. అంతకంటే నీటి మట్టం తగ్గినట్లయితే అక్కడ పంపులను నడపడం సాధ్యం కాదు.



**కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు నిర్వహణలో సాగర్ డ్యామ్**

సాగర్ నీటి విషయంలో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతోంది. నవంబర్ 29వ తేదీ అర్ధరాత్రి దౌర్జన్యంగా నీళ్లు విడుదల చేసుకున్నారు. ఏపీ అధికారులు. దీంతో రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. ఏపీ, తెలంగాణ పోలీసులు ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకున్నారు. ఈ వివాదంపై కృష్ణా రివర్ బోర్డు జోక్యం చేసుకుంది. రెండు రాష్ట్రాలతో మాట్లాడి ప్రస్తుతం ప్రాజెక్ట్ పహారాను సెంట్రల్ ఫోర్స్ కు అప్పగించింది.